

# శ్రీ వర లక్ష్మీ వ్రతం మండల మహా పూజ

2021 సం|| అనగా ఈ ఏడాది, శ్రీ సుబ్రమణ్య స్వామి మహా మండల దీక్ష 40 రోజులు ఇటీవలే పూర్తి అయినది. ఇప్పుడు శ్రీ వరలక్ష్మి దేవి కోసం, ఎందుకు మండల దీక్ష తప్పనిసరిగా చేయాల్సి వస్తుందో, ముందుగా మీకు పండిత మండలి వివరిస్తుంది.

గత ఏడాది 2020 సం|| sept 30 నుండి 10.45 ని|| 14, 15 తేదులలో 3 రోజులు, అనగా sept 15 వరకు మద్యాహ్నం 2.20 వరకు, 6 గ్రహాలు;

1. సింహ రాశి లో - సూర్య గ్రహం
2. కర్కాటక రాశి లో - చంద్ర గ్రహం
3. కన్యా రాశి లో - బుధ గ్రహం
4. మేష రాశి లో - మంగళ గ్రహం
5. ధనుస్సు రాశిలో - గురు గ్రహం
6. మకర రాశి లో - శని గ్రహం

ఇలా 6 గ్రహాలు తమ తమ స్వగృహాలలో కూర్చున్నవి. దాదాపు 600 సం|| క్రితం ఇలాంటి గ్రహ సమ్మేళనం జరిగి, ఇప్పుడు, మన కాలంలో 2020 సం|| లో ఇది జరిగింది. ఇలా ఎంత కాలం ఉంటాయి. అన్న ప్రశ్నకు 2020 sept 14 నుండి తర్వాత 2021 sept 13 వరకు దీని ప్రభావం భూమి పైన మానవుల పైన పడుతుందని జ్యోతిష్యం చెప్పింది. ఈ సందర్భంలో కుజ (mars) భూమి కి దగ్గరగా రాబోతున్నది. దాని ఫలితంగా, 3 కాల సర్ప దోషాలుంటాయి. అని జ్యోతిష్యం చెప్పింది.

## కాల సర్ప దోషం అంటే ఏమిటి?

అనే ప్రశ్నకు భూమి ఆకర్షణ శక్తికి, కుజ గ్రహం, అతి దగ్గరగా వచ్చింది. అందుకే దాని వలన అగ్ని ప్రమాదాలు, అనేక అగ్ని ప్రమాదాలు, జల ప్రమాదాలు, జల గండాలు, భూకంపాలు అనేక కాల మృత్యువులు, దారుణ మృత్యువులు, అప మృత్యువులు, వరదలు పొంగి, పంట నష్టాలు జరుగునని, జ్యోతిష్యం చెప్పినట్లు, ప్రాణాల గండాలతో సమస్త దేశాలలో 2020 లో మానవ జాతి విల విల లాడి పోయింది. కాల సర్ప దోషం అంటే ఒక్క మాటలో "మృత్యువు" అని అర్థం.

ఇవి గాక, మరలా, 5 అనగా పంచ గ్రహం యోగం, కేవలం- 5 గ్రహాలు తమ స్వంత గృహాలలో ఉండుట, మరలా చతుర్ గ్రహ యోగం, ఇవన్నీ 2020 లో ఉన్నవి. ఈ

సం. ఈ ప్రభావమంతా ఈ సం.తో ఆగిపోకుండా, 2021 సం. sept వరకు ఉన్నది. గత సం. చాలా రంగాలకు, తీవ్రమైన ఆర్థిక పీడ కలిగించి, దాని నుండి ఈనాటికీ ప్రజలు కోలుకోకముందే, ఈ 2021 సం. మరలా 4 కాల సర్ప దోషాలు గండాలు వచ్చాయి. అందులో 3 గడచి పోయాయి. ఈ ఏడాది 4 తేది డిసెంబర్ మరొక, కాల సర్ప దోషం మిగిలి ఉన్నది. ఈ సం. దోషాలు, 2022 ఉగాది వరకు ఇంకా సమస్యలున్నందున, ఈ సం. సాక్షాత్ ఆ కుజుడే, 'రాజు' గా ఉన్నందున, ఈ సం 2nd Time కోవిడ్ తో ఎంతగా కష్టపడ్డారో, ఎన్ని కుటుంబాలకు దుఃఖాలు మిగిలాయో అందరికీ తెలుసు. 2021 సం|| లో సైతం 4 కాల సర్ప దోషాలు వచ్చి ప్రపంచం చిన్నా భిన్నం అయింది. ఈ సం|| ఆదాయాలు కొంచెం, ఖర్చులు అధికం, మరియు గ్రహ గతుల ననుసరించి, అన్ని ఆటంకాలు తొలగించుకొని, శ్రీ మహాలక్ష్మి ని తమ గృహం లో నిలుపుకోవాలి.

ఈ సం. కనుక ఏలనాటి శని పడ్తే, వెంటనే వదలదు. జీవితంలో, చాలా తీవ్ర కష్టములు కలిగించే మార్పులు రానివ్వకుండా ఉండేందుకే, ఈ 40 రోజుల మండల శ్రీ వరలక్ష్మి దీక్ష. దీని వలన అన్ని పనులు సక్రమంగా నెరవేరుటయే కాకుండా, శ్రీ మహా లక్ష్మి దేవి మహానుగ్రహం వల్ల మహాదైశ్వర్య ప్రాప్తి కలుగుతుంది. శ్రీ మహా లక్ష్మి దేవి వారి కున్న సమస్త దుఃఖ దైన్య స్థితులు తొలగిస్తుంది.

# శ్రీ మహా లక్ష్మీ దేవి ఆరాధన ఎన్ని విధములు?

## 1. శ్రీ మహా లక్ష్మీ దేవి నిత్య పూజ

దీనిని నిత్యమూ శ్రీ నిత్య మహాలక్ష్మి పూజ అంటారు. చాలా హిందూ కుటుంబాలలో, ప్రతి నిత్యం శ్రీ మహాలక్ష్మి దేవికి అష్టోత్తర పుష్ప పూజ లేక కుంకుమార్చన శ్రద్ధాళువులు చేస్తుంటారు. అర్చన లో షోడశ ఉపచారాలు ఉంటాయి. శుద్ధాన్నం కానీ, బెల్లం పొంగలి నైవేద్యం గానీ, ఫలాలు సమర్పించి హారతిస్తారు. ఇది నిత్యం శ్రీ మహా లక్ష్మీ దేవిని ఆరాధించు విధానము.

## 2. ప్రతి శుక్ర వారం శ్రీ లక్ష్మీ పూజ

శుక్రవారపు శ్రీ మహా లక్ష్మీ పూజకు బుధవారం నుండే ఏర్పాట్లు చేసుకుంటారు. గురువారం శ్రీ లక్ష్మీ వారం అంటారు. గురు, శుక్ర, మంగళ వారాలలో దేవతా మూర్తులను కదిలించరు. అందుకే, పూజ, గృహం అంతా, బుధ వారం శుభ్రంగా చేసుకొని, శుక్రవారపు పూజకు ఒక రోజు ముందే సిద్ధంగా ఉంటారు.

ఆ దినం పూజా మందిరం కొన్ని ఎక్కువ పూలతోనే అలంకరిస్తారు. తర్వాత, శ్రీ లక్ష్మీ దేవి మూర్తి లేక శ్రీ లక్ష్మీ నారాయణుల మూర్తికి లేక శ్రీ చక్రానికి, పాలాభిషేకం గానీ లేక పంచామృతాభిషేకం చేస్తారు. బ్రాహ్మీగోమాత పాలతో కనుక అభిషేకం చేస్తే, గృహంలో శక్తి పెరుగుతుంది. చేసే వారికి సర్వ అనారోగ్యాలు తొలగి, బ్రహ్మ వర్చస్సు,

లక్ష్మి కళ శరీరంలో ప్రవేశిస్తుంది. శుక్రవారం, ఇంట్లో క్షీర పాయసం శ్రీ లక్ష్మి దేవికి సమర్పిస్తారు. కేవలం నానబెట్టిన బియ్యమును, బ్రాహ్మి గోమాత పాలతోనే ఉడికించి, కలకండ పొడి గానీ, పాత బెల్లం గానీ ఆవు నేయి, ఏలక పొడి, పచ్చ కర్పూరం, కుంకుం పువ్వు, ద్రాక్ష, జీడిపప్పు వేయించి, ఇందులో కలుపుతారు. దీనినే క్షీరాన్నము లేక పాల పాయసం అంటారు. ప్రధానంగా శ్రీ మహాలక్ష్మి నారాయణులకు సమర్పించే ప్రధాన నైవేద్యం ఇదియే! శుక్రవారం నాటి శ్రీ మహా లక్ష్మి పూజకు తలకు నూనె అంటుకొని అభ్యంగన స్నానం చేసి సూర్యోదయం లోపలే భారతీయ మహిళలు ఇవన్నీ పూర్తి చేసేస్తారు.

శ్రీ మహా లక్ష్మి నారాయణ పూజ భక్తులకు, నిజమైన ఉత్తమ భక్తులుగ, శుద్ధాంతరంగులుగ, శాంతం గలవారుగ తీర్చి దిద్దుతుంది. ముందుగా శ్రీ గణేశ పూజ, పిదప శ్రీ మన్నారాయణ పూజ తులసీ దళాలతో చేసి, అదే తులసీ దళాలు తీసుకొని శ్రీ మహాలక్ష్మి దేవికి పూజ చేయటం తో శ్రీ మహా లక్ష్మి దేవి గొప్ప అనుగ్రహం ప్రసాదిస్తుంది.

## 3. శ్రావణ మాసంలో – ప్రతి సోమవారం, శ్రీ మహా లక్ష్మి పూజ మరియు రుద్రాభిషేక పూజ

శ్రావణ మాసం శ్రవణా నక్షత్రం తో కూడినది. శ్రీ వెంకటేశ్వర స్వామి వారి పరమ పవిత్ర జన్మ నక్షత్రం కనుక ఈ దినం శ్రీ మహా లక్ష్మి నారాయణులను ప్రత్యేకంగా, బిల్వ పత్రాలతో అర్చన జరుగుతుంది. బిల్వ పత్రం సాక్షాత్ శ్రీ మహా లక్ష్మి నిలయం.

శ్రావణ సోమవారాలలో, శ్రీ లక్ష్మీ నారాయణులిద్దరికీ, బిల్వ పత్ర పూజ, చాలా విశేషమైనది. ఈ దినం పగలంతా ఉపవశిస్తారు. శ్రీ శివ పంచాక్షరి జపం కనీసం 5 వేలు చేస్తుంటారు. సాయంకాలం శ్రీ శివ రుద్రాభిషేకం చేసి, నైవేద్యం, హారతి, వేద మంత్ర పుష్పములు అయిన తర్వాత, పండ్లు, పాలు, లేక ఫలహారం లైట్ గ తీసుకుంటారు. ఈ దినం చేసే శివ పూజ అత్యంత ఫలితములు ప్రసాదిస్తుంది. ఇది మహా మహా పర్వ దినము. శ్రావణ సోమవారపు రుద్రాభిషేకాలు, కోట్ల జన్మల ఘోర పాతకాలను నశింప చేస్తుంది. సర్వ శుభాలు ప్రసాదించుడు మహా పుణ్య దినం శ్రావణ సోమవారం. యావత్ భారత దేశంలో, ఈ దినం ఉదయం నుండి, రాత్రి ఆలయాలు మూసే వరకు శివాలయాలు లక్షలాది భక్తులతో కిట కిట లాడుతుంటాయి. ఈ దినం ఉపవాసం సర్వ యోగాలు ప్రసాదిస్తుంది. శ్రీ లక్ష్మీ దేవి వర్చస్సు భక్తులలో ప్రవేశిస్తుంది.

## 4. శ్రావణ మంగళ వారాలు

ఈ నెలలో 4 మంగళ వారాలు, శ్రీ సర్వ మంగళ గౌరీ దేవికి పూజా దినాలు. ఈ మహా పర్వ దినాలలో స్త్రీలు ప్రత్యేకంగా, శ్రీ మంగళ గౌరీ పార్వతీ దేవి ని పూజిస్తారు. ఎందువల్లననగా, ప్రతి వారి జీవితంలో, అనేక అశాంతులు మానసికంగా కృంగదీస్తాయి. అనారోగ్యాలు తీవ్రంగా భాదిస్తాయి. కొన్ని సార్లు, మీ సంతానం బాగ చదవరు, అభివృద్ధి కొన్ని సందర్భాల్లో తక్కువగ ఉండవచ్చును. ఆస్థి వివాదాలు, కోర్టు సమస్యలు, భార్యా భర్తల మధ్య సఖ్యత కోసం, కుటుంబంలో ఆనందం కోసం ఈ శ్రావణ మాసంలో, ఇంట్లో ఆనంద కరమైన వాతావరణం కోసం, శ్రీ గౌరీ పూజ శ్రావణ మంగళ వారాలలో జరుగుతుంది.

అన్ని సమస్యలకు పరిష్కారం, శ్రీ శ్రావణ మంగళ గౌరీ పూజ. తమ వివాహ సమయంలో సరియైన ముహూర్త సమయంలో వివాహం జరగనందున కొన్ని దోషాల వల్ల, జీవితం చాలా అశాంతి లోకి వెళ్తుంది. దీని వలన చాలా కృంగిపోతారు. వీటి అన్నింటికీ, ఒకే పూజ 'గౌరీ' దేవి అనుగ్రహం. అది శ్రావణ మంగళ వారంలో జరిగితే, "కుజ" దోషాల వల్ల పైన కష్టాలన్నీ సర్వ 'మంగళ' అయిన శ్రీ గౌరీ మాత శ్రావణ మంగళ వారం తనను అభిషేకించి ఆరాధిస్తే ఈ సకల ఆపదలు వెంటనే తొలగించి అపారమైన శక్తి, శాంతి, గృహంలో దినదినాభివృద్ధి ప్రసాదిస్తుంది. అన్ని గండాలు తొలగిస్తుంది. Mars కష్టాల నుండి తల్లి శ్రీ మంగళ గౌరీ దేవి రక్షిస్తుంది. శక్తీ, బలం, ధైర్యం, స్థైర్యం ఇచ్చే శక్తి మాత శ్రీ మంగళ గౌరీ దేవి.



# శ్రావణ మాసం 40 రోజుల మండల దీక్ష

July 30th నుండి ఆగష్టు నెల అంతయు మరియు Sept 6 వ తేది వరకు శ్రావణ మాసం శ్రీ మహా లక్ష్మీ కటాక్షం కోసం **సాడే సాతి** (ఏలినాటి శని) ఉపశమనం కోసం శని ప్రభావం తగ్గించి, శ్రీ మహా లక్ష్మీ ప్రసన్నత కోసం ప్రారంభమగుచున్న కార్యక్రమము.

1. **జూలై – 30:** సప్తమి- రేవతీ నక్షత్రం తో శుక్రవారం ప్రారంభమగును. ఉదయం శ్రీ లక్ష్మీ దేవికి గర్భాలయంలో అభిషేకాలు, శ్రీ లక్ష్మీ సహస్ర నామార్చ, కుంకుమార్చనలు, సాయంకాలం విశేషంగా ప్రతి దినం 13 హోమాలు జరుగును. 40 రోజుల ఈ నెలలో పర్వ దినాలు.

2. **జూలై – 31:** ఉ.6.38 వరకే సప్తమి, తర్వాత అష్టమి – అశ్వినీ నక్షత్రం. శని వారం

3. ఆది వారం - ఆషాడ కృష్ణ పక్షం – అష్టమి 6.32, భరణీ నక్షత్రం రాత్రి – 7.30 వరకు,

4. సోమ వారం – నవమి – కృత్తిక, రాత్రి 10.05 వరకు

5. మంగళ వారం – దశమి – ఆశ్లేషా కార్తె – రోహిణి రాత్రి – 12.41 వరకు

6. బుధవారం – ఏకాదశి పగలు – 12.26 వరకు, మాస శివ రాత్రి, నక్షత్రం, మృగశిర – రా – 3.10 వరకు

Aug 8 – భానువార అమావాస్య – పద్మక మహా యోగం, శ్రీ జ్యోతిర్ భీమేశ్వర స్వామి వ్రత దినం

Aug 9 – చంద్రోదయం

Aug 13 – నాగ పంచమి పండుగ దినం

Aug 14 – సూర్య షష్ఠి పర్వ దినం

Aug 15 – భాను సప్తమి, ఇండిపెండెన్స్ డే

Aug 17 – సింహ సంక్రాంతి – సా- 4.13 హరి పద పుణ్య కాలం, కృత యుగాంత దినము

**Aug 20 – శ్రీ వరలక్ష్మీ దేవి వ్రతము**

Aug 21 – ఓనం పండుగ

Aug 22 – శ్రావణ పూర్ణిమ, రక్షా బంధన్ డే, శ్రీ చండీ హోమము

Aug 24 – చాతుర్మాస్య ద్వితీయాంకం

Aug 31 – పుబ్బ కార్తె

Sept 1 – శని త్రయోదశి

Sept 5 – మాస శివ రాత్రి, టీచర్స్ డే

Sept 6 – అగ్ని సావర్ణికా మన్వంతరం, కుశ గ్రహణం, పొలాల అమావాస్య, పద్మకయోగ పుణ్య దినం. Ending day

Sept 7 – శివ మౌన వ్రత దినం – అమావాస్య

# శ్రీ కృష్ణాష్టమి 3 రోజుల వేడుకలు

- Aug 25 – సంకష్ట చతుర్థి వ్రతం
- Aug 29 – భాను సప్తమి
- Aug 30 – శ్రీ కృష్ణ జన్మాష్టమి



# శ్రావణ సోమవారాలు శ్రీ శివాభిషేకాలు

## శివ ప్రసన్నత కోసం చేసే ఈ శ్రావణ సోమవార రుద్రాభిషేకాలు

దక్కాల్సిన ప్రయోజనాలు సకాలంలో దక్కేలా అనుగ్రహించేది శ్రావణ సోమవార ప్రదోష అభిషేకం. **"రజత బిల్వ పత్ర విశేష పూజ"** ఉంటుంది. ఎవరుశ్రావణ సోమవారం సాయంకాలం, ఈ వ్రతంలో ఈశ్వరాభిషేకం చేస్తారో, వారికి ధన, ధాన్య, పుత్ర పత్నీ, **బాంధవ** సుఖ సంపత్తులు, ఎప్పటికీ స్థిరంగా ఉంటాయి. ఈ పూజ అద్భుత ఫలితాలనిస్తుంది. ఇలా ఎవరు 21 సం. ప్రదోష వ్రతం శ్రావణ సోమవారాలు చేస్తారో, వారికి శివ దర్శనం అవుతుందని శాస్త్ర వచనం. అంత కాలం ఈ వ్రతం చేయలేని వారు ఎంత కాలం శక్తి ఉంటే అంత కాలం చేయ వచ్చును. శ్రావణ మాసం, August 9 వ తేది సోమవారం మొదటి పూజ తో ప్రారంభమవుతుంది.

1. August – 9th Monday: ఆశ్లేషా నక్షత్రం వారికి ఈ దినం పూజ సర్వ దోష నివారిణి అగును.

2. August -16th అష్టమి – అనురాధా నక్షత్రం వారికి అఖండ ఐశ్వర్య యోగం ఇస్తుంది. (ఈ దినం అనురాధా నక్షత్రం)

3. August 23 శతభిషా నక్షత్రం – ఈ నక్షత్రం వారికి ఈ దినం హోమం పూజ, మహాదైశ్వర్యం ప్రసాదిస్తుంది.

4. August 30 – రోహిణి నక్షత్రం కృత్తిక ఉదయం సకల శుభాలు శ్రీ మహాలక్ష్మీ యోగం ఇస్తుంది.

# శ్రీ శ్రావణ మంగళ వారాలు - శ్రీ గౌరీ దేవి పూజ

## శ్రీ సుగంధ కుంకుమ, వెండి కమాలాలు పూజ

శ్రావణ మంగళ వారాలలో, శ్రీ శ్రావణ మంగళ గౌరీ దేవిని పూజించుట వలన, సర్వార్తి హరమగును. అనగా, అన్ని రకాల ఆర్తి, వేదనలు, హరించబడును. గావున ఈ మంగళ గౌరీ వ్రతమునకు, సర్వార్తి హరశ్రీ మంగళ గౌరీ వ్రతము అందురు.

ఈ వ్రతం చేయువారు, బ్రాహ్మణులకు, వస్త్ర, ధన, అన్న దానములు సాధారణంగా చేయు సాంప్రదాయమున్నది. ఈ శ్రావణ మంగళ వార పూజలు చేయువారు ఒక్క పూట మాత్రమే భోజనం పాటిస్తుంటారు.

1. Aug 10th మఖ – 9-58 వరకు, పూర్వ ఫాల్గుని, ఈ దినం 9-59 నుండి ప్రారంభం. ముందు రోజు చంద్రోదయం ప్రారంభం, మహా పర్వ దినం. శ్రీ లక్ష్మి దేవిని, మొగలి పుష్పాల సుగంధం వెదజల్లే కుంకుమతో **రజత కమలాలతో** పూజిస్తారు. దీని వలన మానవుని హృదయంలో రాజసిక గుణం కరిగించి వేస్తుంది శ్రీ గౌరీ దేవి. ఇక 3 రోజులలో, 13 వ తేది, నాగ పంచమి పుణ్య దినం వస్తుంది.

2. Aug 17th దశమి , జ్యేష్టా నక్షత్రం దినమంతా ఉన్నది. ఈ దినం సింహ సంక్రాంతి, సా. 4.13 కి హరి పద పుణ్య కాలము మరియు కృత యుగాంత దినము. ఈ శ్రావణ మంగళ వారాలంతా, సుగంధ మొగలి కుంకుమ **రజత కమలాలతో** దేవిని పూజించిన, ఐశ్వర్యం ప్రసాదిస్తుంది.

3. శ్రావణ మాసం కృష్ణ పక్షం, 24th విదియ. పూర్వాభాద్రా నక్షత్రము. చాతుర్మాస్య ద్వితీయ సమయము. ఈ దినము సాయంకాలం, 2.58 వరకే తదియ, తర్వాత

చవితి. ఈ చవితి, ఈ దినం, రేపటి దినం, మధ్యాహ్నం 3.41 వరకే ఉంది. అందుకే ఈ రెండు రోజులు సంకష్ట చతుర్థి వ్రతం జరుగుతుంది. మరియు శ్రీ శ్రావణ మంగళ గౌరీ మహా వ్రతం. బిడ్డకు, ఏది అవసరమో తల్లికే తెలుసు. అలాగే, విశ్వ కుటుంబిని శ్రీ మంగళ గౌరీ దేవీ, ఎవరెవరికి ఏది ఇవ్వాలో, దానిని అనుగ్రహించే, రజత కమలాల పూజ సుగంధ మొగలి పూల కుంకుమార్చన, గాజులు సమర్పణ భక్తులు కోరిన యోగ సామ్రాజ్యం ప్రసాదించే దినము.

4. శ్రావణ మంగళ వారం, 31 – నవమి, రాత్రి – 12.20 వరకు, రోహిణి నక్షత్రం- ఉ. 7.52 వరకు మాత్రమే. అందుకే, ముందు రోజే, కృష్ణాష్టమి జరుగుతుంది. ఈ దినం పుబ్బా, కార్తె పెట్టుంది. పగలు 12-42 కి. శ్రావణ మాసంలో ఇది చివరి, శ్రావణ మంగళ వారము. ఈ మాసం లో శ్రీ మంగళ గౌరీ దేవికి, షోడశ ఉపచారాల పూజలు, శ్రీ దేవీ సహస్ర నామార్చనలు, సుగంధ కుంకుమార్చనలతో, **రజత కమలాల** అర్చనలు, విశేష హోమాలు, అర్చనలు, వేద మంత్రాల పఠనము తో, ఈ శ్రావణ మాసంలో ప్రతి దినం మిక్కిలి వైభవోపేతముగ జరుగ బోవుచున్నది. ఇలాగ దేవిని పూజించేందుకు మరలా ఈ దినం కోసం 1 సం. కాలము ఎదురు చూడాలి. అంత మహత్తరమైన పుణ్య దినమిది.

# శ్రీ శ్రావణ శుక్ర వార శ్రీ లక్ష్మీ దేవి పూజా వ్రతము

## వెండి కమలాలు, బిల్వ పత్రాల పూజ

1. శ్రావణ శుక్రవారం, Aug 13th హస్తా నక్షత్రం, ఉ. 8.31 వరకు, తర్వాత చిత్తా నక్షత్రం. ఈ దినం పూజ, సత్ కీర్తి, వైభవం, భూమి, ధన వృద్ధి ప్రసాదిస్తుంది.

2. 20th Aug - 2 వ శుక్రవారం, త్రయోదశి వచ్చింది. శ్రావణ శుక్రవారం, త్రయోదశి వస్తే, అత్యంత శక్తివంతమైనది. సమస్త శుభ యోగాలు ఇస్తుంది. సమస్త కుటుంబానికి, అదృష్ట యోగాలు పడ్తాయి. సమస్త గ్రహ, నక్షత్రములు సకలం అనుకూలం చేస్తుంది ఈ దినం శ్రీ మహాలక్ష్మీ పూజ.

3. Aug 27 పంచమి, శుక్రవారం, అశ్వినీ నక్షత్రం. ఈ నెలంతా ప్రతి రోజూ ప్రత్యేకమైన పండుగలు వస్తాయి. ఈ 3 వ శుక్రవారం, అమ్మ వారు శ్రీ లక్ష్మీ దేవిని గంగా జలంతో అలంకార కలశం నిల్పి శ్రీ లక్ష్మీ నారాయణులకు, బిల్వ పత్ర పూజ మరియు శ్రీ లక్ష్మీ దేవికి, వెండి కమలాలతో పూజ వల్ల, మహాదైశ్వర్య ప్రాప్తి కలుగుతుంది. ఎవరయినా శత్రువులు నిరంతరం వేదిస్తుంటే, వెండితో చేసిన కమలాలు శుక్రవారం శ్రీ లక్ష్మిని ఆరాదిస్తే, శత్రువుల బలం తగ్గిపోతుంది. ఆరోగ్య వృద్ధి, సకల సంపదలు, సర్వ శుభాలు కలుగుతాయి. అపార కీర్తి ప్రతిష్ఠలు, శ్రీ మహాలక్ష్మి ఆ గృహంలో ప్రవేశిస్తుంది.

4. September 3rd – 4 వ శ్రావణ శుక్రవారం. ఈ దినం పునర్వసు- మ.2.38. వరకు 2.39 తర్వాత, పుష్యమి నక్షత్రం.

ఈ శ్రావణ మాసమంతా, శ్రీ నారాయణ మంత్రం 108 సార్లు శ్రీ లక్ష్మీ మంత్రం జపించాలి. ఈ దినం పునర్వసు, పుష్యమి నక్షత్రముల కే కాక సర్వ నక్షత్రములకు, శ్రీ లక్ష్మీ కటాక్షం కలుగుతుంది. శ్రావణ మాసంలో 4 వారాలు ఆచరించు శ్రీ మహా లక్ష్మీ ధన వ్రతం వలన వారి వంశంలో, అందరికీ ఎన్నో శుభాలు జరుగుతాయి. శ్రీ లక్ష్మీ నారాయణుల అనుగ్రహం, ఆశ్రయం లభిస్తాయి.

ఈ 4 వారాలు మరియు 40 రోజులు శ్రీ  శ్రావణ మాసం అంతా పూజలు ఉదయం గర్భ గుడిలో జరిగే అభిషేకాలు పరమ శక్తి వంతమైన హోమాలు, వీని వలన సకల పాపాలు దూరమవుతాయి. శ్రావణ మాసం శుక్రవారాలు పగలు ఉపవాసం ఉండి, (పాలు, ఫల రసం తీసుకోవచ్చు) రాత్రి light గ ఆహారం స్వీకరించవచ్చును.

ప్రతి రోజు చంద్రోదయం సమయంలో, శ్రీ మహాలక్ష్మిని ఆరాధిస్తే, కోటి జన్మల దరిద్రం నశించి ధన ప్రాప్తి కలుగుతుంది.



# శ్రావణ మాసము శని వారము

## శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రత్యేక పూజలు

ఆగష్టు – 14, 21, 28, సెప్టెంబరు 4 (శని త్రయోదశి) – ఈ నాలుగువారాలు ప్రత్యేక శ్రీ వెంకటేశ్వర స్వామి సాలగ్రామానికి, శని దోష నివారణకు, ఈ 4 శని వారాలు, శ్రీ వెంకటేశ్వరునికి నువ్వుల నూనెతో దీపాలు వెలిగిస్తే, సమస్త కోరుకునే కోరికలు నెరవేరుతాయి.

ఈ దినం శ్రీ స్వామి వారికి, నీలి రంగు పూలతో శ్రీ స్వామి వారిని పూజించాలి. తులసి దళాలతో పూజించాలి. శ్రీ స్వామి వారికి, ప్రత్యేక అభిషేకాలు, గంగా జలము, పంచామృత అభిషేకాలు జరుగుతాయి.

సెప్టెంబర్ 4 – శని త్రయోదశి కి చాలా విశేష పూజలు జరుగుతాయి. ఈ దినం భక్తి తో చేసే శ్రీ వెంకటేశ్వర స్వామి పూజల వలన సకల ఈతి బాధలు ఉండవు.

శ్రావణ మాసంలో, ఈ 4 శని వారాలు, శ్రీ విష్ణు సహస్ర నామాలతో పారాయణ, శ్రీ వెంకటేశ్వర స్వామి పూజలు చేసే సాంప్రదాయము చాలా ప్రాచీన కాలం నుండి వస్తున్న ఆచారము. ఈ 4 రోజులు చేసే, పుణ్య స్నానాలు, జపాలు, ఆరాధనలు, జపము, దానములు ఇవన్నీ విశేష ఫలితములు ఇస్తాయి.

ఈ వ్రతం, శని వారములు చేయుట వలన, జన్మ జన్మల అష్ట దరిద్ర్యం తొలగి, ఐశ్వర్యం లభిస్తుంది. అనేక శుభ ఫలితాలు లభిస్తాయి. అజ్ఞానం తొలగుతుంది, సకల దుస్థితులు కరిగి పోతాయి. వివేకం, విజ్ఞానం పెంపొంది, అంతరంగంలో కాంతి నిండి పోతుంది.

ఈ నాలుగు వారాల శ్రావణ మాస శనివారపు శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రత్యేక వ్రతముల వలన శని దోషములు తొలగి పోతాయి. సకల శ్రేయస్సులను, శుభాలను ప్రసాదించును.